


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 15 ఏప్రిల్ 2022 సంపుటి:03 సంచిక:211 పేజీలు:4 వెల: రూ 3-00


## కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం..




ఏలూరు: ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడం పోరస్ కెమికల్ ఫ్యాక్టరీలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. యూనిట్-4లో మంటలు చెలరేగడంతో ఈ

### ఆరుగురు మృతి

ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు బీహార్‌కు చెందిన వారున్నారు. మంటల నుంచి తప్పించుకునే క్రమంలో గాయపడిన వారందరినీ ఏడు 108 అంబులెన్స్‌లలో నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వారిని విజయవాడ ఆస్పత్రికి తీసుకెళ్లారు.ఘటనపై విజయవాడ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. విజయవాడ ఆస్పత్రిలో 12 మందిని చేర్చారు. మార్గమాధ్యలో ఒకరు మృతి చెందారు. 12 మందికి చికిత్స అందిస్తున్నాం. ఒకరిద్దరు తప్ప అందరి పరిస్థితి విషమంగా ఉంది. 70 శాతంపైగా గాయాలయ్యాయి. బాధితులకు అత్యవసర చికిత్స అందిస్తున్నామని భాగ్యలక్ష్మి అన్నారు. ఘటనపై సూపర్‌వైజర్ రాజు స్పందిస్తూ.. ఫ్యాక్టరీలో పనిచేస్తుండగా భారీ శబ్దం వచ్చింది. చూసేసరికి ఫ్యాక్టరీ మొత్తం మంటలు అలుముకున్నాయి. కింది విభాగంలో పనిచేస్తున్న అందరం బయటకు పరుగులు తీశాం. పైవిభాగంలో పనిచేస్తున్న కొంతమంది మంటల్లో సజీవదహనమయ్యారు. ఫ్యాక్టరీలో ఎప్పుడూ ఇలాంటి ప్రమాదం జరగలేదని అన్నారు.

## ఇది దేశానికే గర్వకారణం.. శక్తి వనరుగా పనికొస్తుంది : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: భారతావనికి ప్రధానులుగా వ్యవహరించిన వాళ్లలో ఎక్కువమంది గౌరవప్రదమైన కుటుంబాల నుంచి వచ్చారని, ఇది దేశానికే గర్వకారణమైన విషయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గురువారం న్యూఢిల్లీలో 'ప్రధాన మంత్రుల మ్యూజియం'ను ప్రారంభించిన అనంతరం.. తొలి టికెట్ కొనుక్కుని లోపలికి వెళ్లిన ఆయన ప్రసంగించారు. ఈ మ్యూజియంను దేశాన్ని పాలించిన 14 మంది ప్రధానులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు ప్రధాని మోదీ. ప్రధాన మంత్రుల జీవిత విశేషాలతో కూడిన ఈ మ్యూజియంను.. 75 ఏండ్ల స్వతంత్ర భారత్ ను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంలోనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మ్యూజియాన్ని ప్రారంభించిన



అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మ్యూజియం అంతా కలియతిరిగారు. గత ప్రధానుల గురించిన జీవిత చరిత్రలను వీడియోల ద్వారా వీక్షించారు."దేశంలోని ప్రధానులంతా.. నాటి సవాళ్లను అధిగమించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారి వ్యక్తిత్వం, సాధించిన విజయాలతో పాటు నాయకత్వానికి వివిధ కోణాలు ఉన్నాయి. ఇవి ప్రజల స్మృతిలో నిలిచిపోవాలి. ఈ ప్రధానమంత్రి మ్యూజియం.. భవిష్యత్తును నిర్మించడానికి శక్తి వనరుగా మారుతుందని నమ్ముతున్నా. ఈ మ్యూజియం నుంచి దేశం, భావి తరాలు స్ఫూర్తి పొందుతాయి. మన ప్రధానుల్లో చాలా మంది సామాన్య కుటుంబాల నుంచి, మారుమూల, గ్రామీణ ప్రాంతాల నుంచి, నిరుపేద కుటుంబాలు నుంచి, రైతు కుటుంబాల నుంచి.. వచ్చిన వాళ్లు ఉన్నారు. ఇది భారతీయులమైన మనకు ఎంతో గర్వకారణం" అని ప్రధాని ప్రసంగించారు.

మ్యూజియం ప్రత్యేకతలు

ఢిల్లీలోని తీన్ మూర్తి ఎస్టేట్ లో 15,600 చదరపు మీటర్ల వైశాల్యంతో రెండు బ్లాకులు, 43 గ్యాలరీలతో ఈ సంగ్రహాలయాన్ని నిర్మించారు.

రైజింగ్ ఇండియా కథ స్ఫూర్తిగా ఈ మ్యూజియానికి డిజైన్ చేశారు.

భారత స్వాతంత్ర్య సంగ్రామం, రాజ్యాంగ నిర్మాణం, ప్రధానులు ఎదుర్కొన్న వివిధ సవాళ్లు, దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన వైనాన్ని మ్యూజియంలో చూపించనున్నారు.

వాటితో పాటు దివంగత ప్రధానులు ఉపయోగించిన వస్తువులనూ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచుతారు.

నేత తరానికి ఆనాటి ప్రధానుల సేవలు, నాయకత్వ పటిమ, దార్శనికత, విజయాల గురించి తెలియజేసేందుకు ప్రధానమంత్రి సంగ్రహాలయ ఎంతో దోహదం చేయనుంది.

టికెట్ ధర 100 రూపాయలు. విదేశీయులకు మాత్రం 750 రూపాయలు.

ఐదు నుంచి 12 ఏళ్లలోపు పిల్లకు మాత్రం సగం ధర ఉంటుంది.

విద్యాసంస్థల తరపున వెళ్తే మాత్రం.. 25 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది.

## రాజ్యాంగానికి ప్రతిరూపం అంబేడ్కర్: సీఎం జగన్



అమరావతి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 131వ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, పినేపే విశ్వరూప్, ఎంపీ నందిగం సురేష్, జూపూడి ప్రభాకర్ పాల్గొన్నారు."రాజ్యాంగానికి ప్రతి రూపం బాబా సాహెబ్. అణగారిన వర్గాలకు ఆశాదీపం ఆయన. ఆయన భావాలకు మరణం లేదు. 100 ఏళ్లకుపైగా భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న ఆ మహానుభావుడికి, ఆ మహాశక్తికి, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## భారత్, అమెరికా మధ్య బలమైన సైనిక సంబంధాలు: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: భారత్, అమెరికా మధ్య బలమైన సైనిక సంబంధాలున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హవాయి ఓహూ ద్వీపంలోని అమెరికా భారత పసిఫిక్ కమాండ్, మిలిటరీ శిక్షణ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. కమాండర్ అడ్మిరల్ జాన్ అక్విలినో ఘన స్వాగతం పలికారు. భారత్, అమెరికా మధ్య బలమైన రక్షణ భాగస్వామ్యం పురోగతిపై రాజ్‌నాథ్ సింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, ఐక్యత గురించి ప్రస్తావించారు. భారత్ అమెరికా ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అన్ని డొమైన్లలో భారత్- అమెరికా రక్షణ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇండో పసిఫిక్ కమాండ్ నాయకత్వంతో విస్తృత స్థాయి చర్చలు జరిపారు.ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. హవాయిలోని ఓహూ ద్వీపంలో అమెరికా భారత పసిఫిక్ కమాండ్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల సందర్శించినట్లు తెలిపింది. ఇరు దేశాల రక్షణ వర్గాలతో పలు అంశాలపై చర్చలు జరిపినట్లు పేర్కొంది.

## పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఆదిమూలపు సురేష్ బాధ్యతలు

అమరావతి: పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా ఆదిమూలపు సురేష్ బాధ్యతలు చేపట్టారు. గురువారం సచివాలయంలో తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానన్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన వికేంద్రీకరణ చేపడతామని మంత్రి అన్నారు.



రాజకీయ నేపథ్యం:ఐఆర్ఎస్ అధికారిగా 2004 వరకు దాదాపు 22 సంవత్సరాల పాటు పనిచేశారు. 2009లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో వైఎస్సార్ ఆశీస్సులతో కాంగ్రెస్ తరఫున యర్రగొండపాలెం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2014లో సంతనూతలపాడు నుంచి, 2019 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున గెలుపొందారు. సీఎం వైఎస్ జగన్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా కొనసాగారు.

## అగ్నిప్రమాదంపై సీఎం జగన్‌ద్భ్రాంతి.. మృతుల కుటుంబాలకు పరిహారం

అమరావతి: ఏలూరు జిల్లా అక్కిరెడ్డిగూడెం పోరస్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు, గాయపడిన వారికి రూ. 2 లక్షలు పరిహారంగా ప్రకటించారు.ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు చేయవల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను, ఎస్పీని ఆదేశించారు. గాయపడిన వారికి పూర్తి స్థాయిలో వైద్య సహాయం అందాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



ప్రధాని మోదీ సంతాపం

న్యూఢిల్లీ: ఏలూరు కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అమరావతి: అంబేద్కర్ ఆశయాలను తూచ తప్పకుండా పాటిస్తూ అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. నిన్నటి మంత్రి వర్గ విస్తరణలో అంబేద్కర్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ తూచ తప్పకుండా పాటించారని, మహనీయుడు అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే స్ఫూర్తిగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని పలువురు వక్తలు అన్నారు.




## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఉషశ్రీ చరణ్



తాడేపల్లి: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉషశ్రీ చరణ్ బాధ్యతలు చేపట్టారు. గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ మహిళనైన నాకు మంత్రిగా అవకాశం కల్పించారు. ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా నాకు అవకాశం ఇచ్చారు. బీసీలను అందరూ ఓట్ బ్యాంక్‌లా చూశారు.కానీ సీఎం జగన్ బీసీ, మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. మహిళా పక్షపాత ప్రభుత్వంలో మంత్రిగా ఉండటం అదృష్టం. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తాం. మహిళలకు ఇప్పటి వరకూ ఎవరూ ఇవ్వని 50శాతం రిజర్వేషన్ ఇచ్చారు. మహిళలకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు, ఆసరా, చేయూత ఇచ్చారు. మహిళా సాధికారత అన్ని రంగాల్లోనూ సాధించేలా సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారు' అని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు.

## ఏలూరు మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలి: పవన్

అమరావతి: ఏలూరు పోరస్ కెమికల్ ఫ్యాక్టరీ ఘటన విషాదకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్కో ప్రమాదానికి ఒక్కోలా పరిహారం ఏమిటి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. లూరు ఘటనలో మృతుల కటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ప్రభుత్వం తరపున రూ.25 లక్షల పరిహారం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రతాప్ తెలిపారు. మృతుల కుటుంబాలకు కంపెనీ తరపున రూ.25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ప్రతాప్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని ప్రతాప్ పేర్కొన్నారు.



# సంపాదకీయం

**శుక్రవారం 15 ఏప్రిల్ 2022**

## నేపాల్ మళ్లీ స్నేహహస్తం

భారత్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా దేశంలో మూడు రోజులు పర్యటించారు. రెండేళ్ల క్రితం సరిహద్దుల విషయంలో వివాదం తలెత్తాక అప్పటికే అంతంతమాత్రంగా ఉన్న సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. వాటిని మళ్లీ సరిచేసుకోవడమే దేవ్‌బా తాజా పర్యటన ఆంతర్యం. నిరుడు జూలైలో అయిదోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాక దేవ్‌బా జరిపిన మొదటి విదేశీ పర్యటన ఇది. ఇరుగు పొరుగు అన్నాక సమస్యలు తలెత్తడం, అవి విభేదాలుగా పరిణమించడం వింతేమీ కాదు. శతాబ్దాలుగా భారత్, నేపాల్ దేశాల మధ్యా సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలున్నాయి. అందుకే అప్పుడప్పుడు పొరపొచ్చాలు ఏర్పడినా, మరో దేశం ఆ సమస్యలను స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూసినా ఇరు దేశాలూ ఎప్పటికప్పుడు సంయమనం పాటించి లోటుపాట్లు సరిదిద్దుకుంటున్నాయి. తిరిగి ఒక్కటవుతున్నాయి. దేవ్‌బాకు ముందున్న ప్రధాని కేపీ ఓలి చైనా ప్రభావంతో మన దేశంతో తగాదాకు దిగారు. పర్యవసానంగా ఇరు దేశాల సంబంధాలూ దెబ్బతిన్నాయి. ఆ తర్వాత వచ్చిన దేవ్‌బా ఆ సంబంధాలను తిరిగి మామూలు స్థితికి తెచ్చేందుకు కృషి చేశారు. దానిలో భాగంగానే ఆయన భారత్ పర్యటనకొచ్చారు. నేపాల్‌కు ఇది ఎన్నికల సంవత్సరం కూడా. కనుక రెండు దేశాల మధ్య తలెత్తిన సరిహద్దు వివాదం సమస్య ఆ ఎన్నికల్లో ప్రముఖంగా ప్రస్తావనకు రావడం ఖాయం. ఉత్తరాఖండ్‌లో భాగంగా ఉన్న లింపియాధుర, కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలను నేపాల్ 2020లో తన మ్యాప్‌లో భాగంగా చూపింది. దానికి సంబంధించిన బిల్లుకు అక్కడి పార్లమెంటులో ఆమోద ముద్ర పడింది. రాబోయే ఎన్నికల్లో దేవ్‌బాను దెబ్బతీయడానికి మాజీ ప్రధాని ఓలి శర్మ, ఇతరులు గట్టిగానే ప్రయత్నిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా ఇరు దేశాల విదేశాంగ కార్యదర్శుల స్థాయిలో ఈ వివాద పరిష్కారానికి ఒక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. బిహార్‌లోని జయనగర్ నుంచి నేపాల్‌లోని కుర్తా వరకూ నడిచే రైలుకు ఇరు దేశాల ప్రధానులు పచ్చజెండా ఊపారు. 35 కిలోమీటర్ల నిడివిగల ఈ మార్గంలో ఇరు దేశాల మధ్యా ప్రారంభమైన తొలి బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ ఇది. దీన్ని మరింత దూరం పొడిగించడానికి మన దేశం సాయపడ బోతోంది. అలాగే మన దేశం నిర్మించిన విద్యుత్ కారిడార్‌ను కూడా లాంఛనంగా దేవ్‌బాకు అప్పగించారు. ఈ కారిడార్ వల్ల అక్కడి ఈశాన్య ప్రాంత మారుమూల పల్లెలకు సైతం నేపాల్ విద్యుత్ సదుపాయం అందించగలుగుతుంది. ఇవిగాక నేపాల్‌లో విద్యుదు త్పత్తి ప్రాజెక్టులను ఉమ్మడిగా అభివృద్ధి చేయడంతో సహా మరెన్నో ఒప్పందాలపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. మన దేశంతో నేపాల్ క్రమేపీ సన్నిహితమవుతున్న తీరును చైనా గమనిస్తూనే ఉంది. దేవ్‌బా మన దేశం రావడానికి మూడు రోజుల ముందు నేపాల్‌లో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ పర్య టించారు. ఒక్క మన దేశంతో మాత్రమే కాదు... అమెరికాతో కూడా నేపాల్ దగ్గరవుతుండటాన్ని దృష్టిలో ఉంచుకునే వాంగ్ యీ హుటాహుటీన ఈ పర్యటనకొచ్చారు. నేపాల్‌లో రోడ్లు, విద్యుత్ ప్రాజెక్టుల కోసం ఒక సంస్థ ద్వారా తాను అందించదల్చుకున్న సాయం అంగీకారమో కాదో మార్చి 28 లోగా చెప్పాలని అమెరికా గడువు విధించింది. 50 కోట్ల డాలర్ల విలువైన ఆ గ్రాంటు స్వీకరించడానికి నేపాల్ కొంత సందేహించింది. అయితే దీన్ని అంగీకరించకపోతే నేపాల్‌తో తన ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించుకుంటానని అమెరికా హెచ్చరించడంతో గడువుకు ఒక్కరోజు ముందు నేపాల్ పార్లమెంటు ఆ గ్రాంటు తీసుకోవడానికి ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణను వ్యతిరేకిస్తూ ఐక్యరాజ్యసమితిలో నేపాల్ ఓటువేసింది. దీనికి కూడా అమెరికా ఒత్తిడే కారణం. చిత్రమేమంటే ఈ రెండు అంశాల్లోనూ ప్రచండ నాయకత్వంలోని మావోయిస్టు సెంటర్, మాధవ్ నేపాల్ ఆధ్వర్యంలోని యూనిఫైడ్ సోషలిస్టులు ప్రభుత్వానికి మద్దతునిచ్చాయి. చైనాకు అత్యంత సన్నిహితమని ముద్ర ఉన్న మాజీ ప్రధాని శర్మ ఓలి నాయకత్వంలోని యూనిఫైడ్ మార్క్సిస్టు?లెనినిస్టు పార్టీ సైతం తటస్థంగా ఉండిపోయింది. ఈ పరిణామాలతోపాటు భారత్‌లో దేవ్‌బా పర్యటించడాన్ని కూడా చైనా జీర్ణించుకోలేకపోయింది. నెహ్రూ ఏలుబడిలో దక్షిణాసియా దేశాలతో మన సంబంధాలు సక్రమంగా ఉండటం లేదని నిపుణులు విమర్శించేవారు. ముఖ్యంగా నేపాల్‌తో సంబంధాల విషయంలో మనం పెద్దన్న పోకడలకు పోతే ఆ దేశం చైనాను ఆశ్రయించే అవకాశం ఉన్నదని హెచ్చరించేవారు. చిత్రమేమంటే అనంతరకాలంలో కేంద్రంలో ఏ పార్టీ అధికా రంలో ఉన్నా ఈ విషయంలో దిద్దుబాటు చర్యలు అంతంతమాత్రమే. అందువల్లే నేపాల్‌కు చైనా సన్నిహితం కాగలిగింది. వేలాదిమంది నేపాలీ విద్యార్థులకు తమ దేశంలోని విద్యాసంస్థల్లో చవగ్గా చదువుకునే అవకాశం కల్పించింది. నేపాల్‌లో మాండరిన్ భాష నేర్పించడానికి పలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటికైతే నేపాల్ కమ్యూనిస్టు పార్టీలు భారత్, అమెరికాలతో దేవ్‌బా ప్రభుత్వ సంబంధాలపై నోరెత్తడంలేదు. అయితే ఈ ఏడాది చివరిలో జరగబోయే ఎన్నికలనాటికి అమెరికా మాటెలా ఉన్నా భారత్ వ్యతిరేకతను రెచ్చగొట్టి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తాయి. కనుక సరిహద్దు అంశంలోనైనా, మరే ఇతర విషయంలోనైనా మన దేశం ఇచ్చిపుచ్చుకునే ధోరణితో, సామరస్యపూర్వకంగా వ్యవహరించడం అవసరం. ఆ దిశగా చర్యలు తీసుకోవడానికి దేవ్‌బా తాజా పర్యటన దోహదపడితే ఇరు దేశాల సంబంధాలూ మరింత మెరుగుపడతాయి.

# సిక్కోలులో ఇంటి పోరు

శ్రీకాకుళం, ఏప్రిల్ 14, శ్రీకాకుళం జిల్లా టెక్కలి. గత ఎన్నికల్లో వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా.. ఇక్కడ టీడీపీనే గెలిచింది. ఈ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఎక్కువగా ఉన్నా? వారి మధ్య ఆధిపత్యపోరు పార్టీకి ప్రతికూలంగా మారింది. ఒకరంటే ఇంకొకరికి గిట్టదు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో పరిస్థితి మారలేదు. నాయకులకు కీలక పదవులు కట్టబెట్టినా నిత్యం నియోజకవర్గంలో ఏదో ఒక మూల అనైక్యత బయట పడుతూనే ఉంది. పెద్దల పిలుపుతో ఆ మధ్య టెక్కలి వైసీపీ నేతలు ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్, కాళింగ కార్పొరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, కేంద్ర మాజీ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ అధ్యక్షురాలు కిల్లి కృపారాణిలు తాడేపల్లి వెళ్లారు. అందరినీ కూర్చోబెట్టి గట్టిగానే క్లాస్ తీసుకున్నారట. నియోజకవర్గంలో కీలక నాయకులు ఇలా ఎవరికివారుగా ఉంటే కుదరబోదని ముఖం మీదే చెప్పినట్టు తెలుస్తోంది. ఇకపై టెక్కలిలో ఎవరు ఏం చేయాలి.. ఎలాంటి డైరెక్షన్‌లో పనిచేయాలో పార్టీ పెద్దలు స్పష్టత ఇచ్చారట. పార్టీ పెద్దల దగ్గర తలూపిన టెక్కలి వైసీపీ నేతలు.. నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తారా అనే ప్రశ్న కేడర్‌లో అలాగే ఉండిపోయిందట. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఉగాది సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్వయంగా పేరడ, కిల్లి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. సతీసమేతంగా దువ్వాడ వెళ్లడంతో పార్టీలో చర్చగా మారింది. వైసీపీ పెద్దల చీవాట్లు పనిచేస్తున్నాయని అనుకుంటున్నారట. అయితే ప్రస్తుతానికి పైకి నవ్వుతూ కనిపిస్తున్న ఈ ముగ్గురు నాయకులు నిజంగా మారినట్టేనా అనే అనుమానాలు కేడర్‌లో ఉన్నాయట. ఒకరినొకరు నమ్మితే గొడవలు ఉండబోవని.. కానీ.. వాళ్ల మధ్య నమ్మకం మిస్ అయిందని చెబుతున్నారు. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడలేవన్నట్టు.. టెక్కలి వైసీపీ వరలో మూడు కత్తులు కలిసి సాగుతాయా అనే లోకల్‌గా ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో కాళింగ సామాజికవర్గం గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉంది. దువ్వాడ, పేరాడ, కిల్లి ఆ సామాజికవర్గమే. కానీ.. వారి మధ్య అనైక్యత కారణంగా వైసీపీకి టెక్కలిలో చేదు ఫలితాలు తప్పడం లేదు. నమ్మకం లేని చోట పైపై నవ్వులు.. పలకరింపులు ఎంతకాలం పనిచేస్తాయో చెప్పలేకపోతున్నారట. ప్రస్తుతం నియోజకవర్గంలో ముగ్గురికీ వేర్వేరుగా వర్గాలు ఉన్నాయి. నేతలు కలిసినట్టుగానే ఆ వర్గాలు కూడా కలిసి పనిచేయాలి. లేకపోతే క్షేత్రస్థాయిలో కుమ్ములాటలు తప్పకపోవచ్చు.

# యూ టర్న్ తీసుకున్న సుచరిత



గుంటూరు, ఏప్రిల్ 14,మాజీ హోంమంత్రి సుచరిత.. సీఎం జగన్‌ను కలిసొచ్చాక మీడియా ముందు స్టోరీ మార్చేశారు. మంత్రి పదవి రాలేదని అలకబూని.. ఆగ్రహంతో రగిలిపోయి.. ఇంటికొచ్చిన రాయబారి ఎంపీ మోపిదేవికి రాజీనామా లేఖ ఇచ్చి పంపేసిన సుచరిత.. ఇప్పుడు చల్లబడ్డాక.. అది రాజీనామా లేఖ కాదని.. థ్యాంక్స్ గివింగ్ లెటర్ అంటూ చెప్పడం కామెడీ కాక మరేంటని అంటున్నారు. అమ్మ రాజీనామా చేసిందంటూ.. సుచరిత కూతురు మైకులు ముందు అంత క్లియర్‌గా, కాన్ఫిడెంట్‌గా చెబితే.. లేదు లేదు, అదంతా తూచ్.. మా కూతురు పొరబాటు పడింది.. తప్పుగా చెప్పింది.. అది జస్ట్ థ్యాంక్స్ లెటర్ అంటూ సుచరిత ఇప్పుడు తమాషా తమాషాగా మాట్లాడారు. ఆమె అప్పుడు ఏం చేశారో.. జగన్‌ను కలిశాక ఇప్పుడు ఇలా ఎందుకు అన్నారో.. జనానికి బాగా తెలుసు. పాపం.. సుచరితనే ప్రజలు వెర్రివెంగళప్పలు అనుకుంటున్నట్టున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న మాజీ హోంమంత్రి సుచరితను సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించారు. లోపల జగనన్న గట్టిగానే క్లాస్ పీకారని అంటున్నారు. రాజీనామాపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. సీనియర్ నేతలు మాట్లాడుతున్నప్పటికీ రాజీనామా చేసి ఇబ్బందికర పరిస్థితులు కల్పించారంటూ అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇలాంటి దుందుడుకు చర్యలు పార్టీతో పాటు సుచరిత రాజకీయ భవిష్యత్తుకూ నష్టం చేకూరుస్తాయంటూ గట్టిగానే హెచ్చరించారట సీఎం జగన్. సీఎం జగన్‌తో భేటీకి ముందే మాజీ మంత్రికి తత్వం బోధపడింది. మూడు రోజులుగా సుచరితను పట్టించుకోకుండా పక్కనపెట్టేశారు జగన్. అదేంటి.. అందరినీ బతిమిలాడుతుంటే.. తనతో ఎలాంటి సంప్రదింపులు జరపడం లేదేంటి? అంటూ సుచరిత డిఫెన్స్‌లో పడ్డారని అంటున్నారు. జగన్‌ను కలిశాక.. ఆయన ముందు తన ఆవేదన వెల్లగక్కారని తెలుస్తోంది. మంత్రి వర్గం మొత్తాన్ని మార్చేస్తానని చెప్పి.. 11 మందిని తిరిగి కొనసాగించి తనను పక్కన పెట్టడంతో మనస్తాపానికి గురయ్యానని సీఎంతో చెప్పినట్టు సమాచారం. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులను కొనసాగించి తనను మాత్రమే తొలగించడం బాధ కలిగించిందన్నారు. మంత్రి పదవి ఇవ్వలేకపోవడానికి గల కారణాలను సుచరితకు.. సీఎం జగన్ వివరించినట్టు తెలిసింది. జిల్లా అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి కేబినెట్ ర్యాంకుతో సమానంగా ఉండే హోదా కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చినట్టు సమాచారం. సుచరిత గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటానని సీఎం చెప్పినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలా బుజ్జగిస్తూనే.. రాజీనామాపై సీరియస్‌గా మందలించినట్టు తెలుస్తోంది. దీంతో గొంతులోనే బాధనంతా దిగమింగుకొని.. బయటకు వచ్చి.. మీడియా ముందు గొంతు మార్చి.. స్టోరీ మార్చి.. చెప్పారని చెబుతున్నారు. "జడ్పీటీసీ నుంచి హోం మంత్రి స్థాయి వరకు ఎదిగానంటే అది సీఎం జగన్ కల్పించిన అవకాశమే. అనారోగ్యం కారణంగా నెల రోజులుగా బయటకు రాలేకపోయాను. అనారోగ్య, వ్యక్తిగత కారణాలతో కేబినెట్‌లో కొనసాగలేనేమోనని థ్యాంక్స్ చెబుతూ లేఖ రాస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని రకరకాలుగా వార్తలొచ్చాయి. పదవి ఆశించి రాకపోవడంతో చిన్న ఎమోషన్‌కు గురయ్యా.. దయచేసి ఇంతటితో ఆపేయాలని కోరుతున్నా. రాజకీయాల్లో ఉన్నంతకాలం నేను వైసీపీలోనే కొనసాగుతా. ఎప్పటికీ సీఎం జగన్ విధేయురాలిగానే ఉంటా" అని సుచరిత అన్నారు.

# కాకాని వర్సెస్ అనిల్ సైలెంట్ వార్



నెల్లూరు, ఏప్రిల్ 14, తాంబూలాలు ఇచ్చేశాను.. తన్నుకు చావండి' అన్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్ తన 2.వ కేబినెట్ ను సోమవారం ఏర్పాటు చేశారు. మొదటి మూడేళ్లు మంత్రి పదవులు అనుభవించిన పలువురు తమ పదవీకాలం కొనసాగింపు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. అలాగే.. కొత్త కేబినెట్ లో మంత్రులుగా బాధ్యతలు చేపట్టాలని కూడా అనేక మంది ఎమ్మెల్యేలు ఆశపడ్డారు. పాత మంత్రుల్లో 11 మందికి, కొత్తగా 14 మందికి సీఎం జగన్ తన కేబినెట్ లో చోటు కల్పించారు. ముందుగా చెప్పినట్లు 90 శాతం మంది పాతవారిని తొలగించి, వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించి ఉంటే పెద్దగా నిరసనలు, అలకలు ఉండకపోయేవని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. మంత్రి పదవి కొనసాగింపును ఆశించిన కొందరు తాజా మాజీ మంత్రులు కొత్తగా కేబినెట్ లోకి వచ్చిన మంత్రులపై సెటైర్ల రూపంలో తమ అసంతృప్తిని, అక్కసును వెళ్లగక్కుతున్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన తాజా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కొత్తగా వ్యవసాయ మంత్రి అయిన అదే జిల్లాకు చెందిన సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డిపై సెటైర్ల రూపంలో తన అక్కసునంతా వెళ్లగక్కారు. అనిల్ వ్యాఖ్యలు పైకి సెటైర్లు అనిపించినా.. ఆయన మాటల వెనుక చెప్పలేనంత ఆగ్రహం, ఆవేదన ఉన్నట్లు కనిపిస్తోందంటున్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎంత గౌరవం ఇచ్చారో.. ఎంత సహకారం అందించారో, ఎంత మర్యాదగా చూశారో.. అంతకు డబల్ తాను ఇచ్చేస్తానంటూ అనిల్ కుమార్ యాదవ్ అనడం వైరల్ అవుతోంది. నిజానికి అనిల్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో కాకాణి గోవర్ధన్ ఏమాత్రం తనకు మర్యాద ఇవ్వలేదని, సహకరించలేదని, గౌరవించలేదనే విషయాన్ని అనిల్ కుమార్ చెప్పక చెప్పారంటున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి గాని, సీనియర్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి గాని తనను తమ తమ నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాలకు ఏనాడూ ఆహ్వానించలేదని చెప్పడం గమనార్హం. అయినప్పటికీ తాను మాత్రం కాకాణిని మంత్రిగా తన నియోజకవర్గానికి తప్పకుండా ఆహ్వానిస్తానని అనడం విశేషం. ఎందుకంటే కాకాణి చేసిన తప్పును తాను చేయబోనని అనిల్ కుమార్ చెబుతున్నారు. అంటే.. తాను మంత్రిగా ఉన్నప్పుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పులు చేశారనే భావం అనిల్ కుమార్ యాదవ్ లో బలంగా ఉందనే విషయం స్పష్టం అవుతోందంటున్నారు. మంత్రి పదవిలో కొనసాగింపు పొందలేకపోయిన మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత అయితే.. బాహాటంగానే జగన్ కేబినెట్ కూర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడితో ఆగకుండా బుజ్జగించేందుకు తన వద్దకు వచ్చిన మోపిదేవి వెంకట రమణ చేతికే స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా లేఖ పెట్టి పంపించారు. అఫ్ కోర్స్.. సుచరిత తీరుపై సీఎం జగన్ కు చిర్రెత్తుకొచ్చిందని చెబుతున్నారు. మంత్రివర్గం కూర్పులో రెడ్లకు ఒక న్యాయం, ఎస్సీలకు మరో న్యాయం చేయడం ఏంటంటూ సుచరిత సూటిగా ప్రశ్నించి తన అసహనాన్ని ప్రదర్శించడం గమనార్హం. తాజా మాజీ మంత్రులైన వారిలో ఇప్పటికి సుచరిత, అనిల్ కుమార్ యాదవ్ బహిరంగంగా తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. తాజా మంత్రులపై ముందు నుంచీ తమలో గూడుకట్టుకున్న ఆగ్రహాన్ని బహిర్గతం చేశారు. ఇకపై వీరి దారిలోనే మరి కొందరు తాజా మాజీలు కూడా నడిచే అవకాశం ఉందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. మరో పక్కన మంత్రి పదవులు ఆశించి, భంగపడిన ఎమ్మెల్యేల్లో కూడా అలాంటి ధోరణే కనిపిస్తోందంటున్నారు. ఈ సారి కేబినెట్ లోకి తీసుకున్న వారి కన్నా తాము ఎందులో తక్కువ అని తమను పక్కన పెట్టేశారంటూ కొందరు ఎమ్మెల్యేలు కారాలు, మిరియాలు నూరుతున్నారంటున్నారు. మోనార్క్ జగన్ కు వ్యతిరేకంగా నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేకపోయినా.. తమ అనుచరులతో జరుగుతున్న చర్చల్లో వారు ఇదే విషయాన్ని చెప్పుకుని ఆవేదన చెందుతున్నట్లు వైసీపీ వర్గాల నుంచి సమాచారం వస్తోంది. మంత్రిగా కొనసాగాలని ఎవరికి ఉండదు? అంటూ అనిల్ కుమార్ యాదవ్ తన మనసులో మాటను బయటపెట్టడం విశేషం. మరో పక్కన డైరెక్ట్ గా అలకపాన్పు ఎక్కిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సామినేని ఉదయభాను, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని బుజ్జగించేందుకు వైఎస్ జగన్ పార్టీ సీనియర్లను రంగంలోకి దింపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి వారు అసంతృప్తులను బుజ్జగిస్తున్నారు. ఇక బాలినేని శ్రీనివాస్ రెడ్డి విషయంలో సీఎం జగన్ నేరుగా రంగంలోకి దిగారు. బాలినేనిని తన క్యాంపు ఆఫీసుకు పిలిపించుకుని ఏదో పెద్ద మంత్రమే వేసినట్లున్నారు. ఆ మంత్రమేదో బాలినేనిపై పనిచేసినట్లుంది. చల్లబడ్డారు. జగన్ చెప్పినట్లే తాను చేస్తానంటూ మీడియా ముందు చెప్పారు. ఇంకా అలక వీడని సామినేనిని బుజ్జగిస్తున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలిపించుకుని సర్దుబాటు మాటలేవో చెప్పారు.

# వైసీపీ ఎమ్మెల్యేల ఆగ్రహం చెల్లు

విజయవాడ, ఏప్రిల్ 14, వెంట్రుక కూడా పీకలేరు.. అంటూ ఇటీవల సీఎం జగన్ చేసి చూపిస్తూ చెప్పిన డైలాగ్ ఫుల్ వైరల్ అయింది. అంతకుమించి కాంట్రవర్సీగా కూడా మారింది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి.. అలాంటి వ్యాఖ్యలు చేయడమేంటని సభ్య సమాజం మండిపడింది. స్కూల్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఉన్న సభలో పీకుడు లాంటి బహిరంగ వ్యాఖ్యలు చేయడాన్ని అంతా తీవ్రంగా తప్పుబట్టారు. అయితే, ఏపీలో కొత్త కేబినెట్ ఏర్పాటు.. వైసీపీ ఆశావహుల ఆగ్రహ జ్వాలలతో జగన్ డైలాగ్‌పై మీమ్స్, ట్రోల్స్ విపరీతంగా నడుస్తున్నాయి. జగన్ పీకుడు ఫోటోను, డైలాగ్‌ను సోషల్ మీడియా విపరీతంగా వాడేసుకుంటోంది. జగన్ ఆ వ్యాఖ్యలు చేసింది ప్రతిపక్షాన్ని, మీడియాను కాదని.. తన పార్టీ ఎమ్మెల్యేలనే అంటూ సెటైర్లు పడుతున్నాయి. తనకు ఇష్టం వచ్చిన వారికి మంత్రి పదవి ఇచ్చుకుంటా.. వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరూ తన వెంట్రుక కూడా పీకలేరనేది జగన్ భావన అంటూ మీమ్స్ క్రియేట్ చేసి వైరల్ చేస్తున్నారు నెటిజన్లు. తాజాగా, టీడీపీ ఫైర్ బ్రాండ్ లీడర్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సైతం అదే భావన వ్యక్తం చేయడం ఆసక్తికరంగా మారింది. వెంట్రుక కూడా పీకలేరన్న సీఎం జగన్ వ్యాఖ్యలు వైసీపీ ఎమ్మెల్యేలను ఉద్దేశించే చేశారని టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జగన్ వ్యాఖ్యలను అందరూ ప్రజలనో, మరొకరినో అన్నారని తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నచ్చిన వారికి కేబినెట్‌లో అవకాశం ఇస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి అన్నారని తెలిపారు. తాను చెప్పిందే వేద వాక్కు అని వారికి చెప్పకనే చెప్పారని ప్రభాకర్‌రెడ్డి వివరించారు. ఇష్టం వచ్చినట్లు మంత్రివర్గ కూర్పు చేసినా ఎవరూ ఏమీ చేయలేరన్నదే జగన్ ఉద్దేశం కావొచ్చన్నారు జేసీ. అయితే విద్యాదీవెన పేరిట విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సభలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం సరికాదని జేసీ ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# 'తీర్థం తిరుపతి' టూర్ ప్యాకేజీ..

తిరుపతి, ఏప్రిల్ 14, ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్‌కు చెందిన ఐఆర్‌సీటీసీ టూరిజం టూర్ ప్యాకేజీలను తీసుకు వస్తూనే ఉంటుంది. తాజాగా తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులు వెంకటేశ్వరస్వామి దర్శనం తర్వాత తిరుపతి దగ్గర ఉన్న ఆలయాలను చూడడం కోసం టూర్ ప్యాకేజీలను తీసుకు వచ్చింది. 'తీర్థం తిరుపతి' పేరుతో టూర్ ప్యాకేజీ ప్రకటించింది. ఇక ఈ టూర్ ప్యాకేజీ వివరాలను చూస్తే.. తిరుచానూర్‌లో పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస మంగాపురంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, కాణిపాకం, శ్రీకాళహస్తి చూడచ్చు. అలానే తిరుపతి సమీపంలో మరి కొన్ని ఆలయాలను కూడా చూడచ్చు. ఈ టూర్ మొత్తం ఒక రాత్రి, రెండు రోజుల టూర్ ప్యాకేజీ. తిరుమలలో శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనంతో పాటు ఇతర ఆలయాల సందర్శన కవర్ అవుతుంది. 'తీర్థం తిరుపతి' ప్యాకేజీ మొదటి రోజు తిరుపతి రైల్వే స్టేషన్‌లో ప్రారంభం అవుతుంది. అక్కడ నుండి నారాయణవణానికి బయల్దేరాలి. ఆ తర్వాత అప్పలయ్యగుంటకు భక్తుల్ని తీసుకెళ్తారు. అక్కడ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సందర్శన ఉంటుంది. నెక్ట్స్ శ్రీనివాస మంగాపురం, కపిల తీర్థం చూసేసి? రాత్రికి తిరుపతిలో స్టే చేయాలి. రెండవ రోజు హోటల్ నుంచి చెకౌట్ అయిన తర్వాత తిరుమల ఆలయానికి వెళ్ళచ్చు. తిరుమలలో శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం ఉంటుంది. దర్శనం పూర్తైన తర్వాత తిరుచానూర్‌లో పద్మావతి ఆలయం కి వెళ్ళచ్చు. రెండో రోజు రైల్వే స్టేషన్‌లో డ్రాప్ చేయడంతో టూర్ ముగుస్తుంది. ఇక ఈ ప్యాకేజీ వివరాలను చూస్తే.. ట్రిపుల్ ఆక్యుపెన్సీకి రూ. 4,740, డబుల్ ఆక్యుపెన్సీకి రూ. 6,470, సింగిల్ ఆక్యుపెన్సీకి రూ. 12,410 చెల్లించాలి. అదే ఒకవేళ నలుగురి నుంచి ఆరుగురు ఈ ప్యాకేజీ బుక్ చేస్తే.. అప్పుడు డబుల్ ఆక్యుపెన్సీకి రూ. 4,710, ట్రిపుల్ ఆక్యుపెన్సీకి రూ. 4,570 చెల్లించాలి.

# భారీగా తగ్గుముఖం పడుతున్న కరోనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14,ప్రస్తుతం దేశంలో కరోనా వ్యాప్తి తగ్గుముఖం పట్టింది. పాజిటివ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఇదిలా ఉండగా కరోనా సోకిన వారిపై చేసిన అధ్యయనం బాధితులను కలవరపాటుకు గురిచేస్తోంది. కొవిడ్? సోకిన పురుషుల్లో సంతానోత్పత్తి తగ్గుతుందని పరిశోధకులు ఓ అధ్యయనంలో వెల్లడించారు. ఐఐటీ బొంబాయి పరిశోధకులు కరోనా బారిన పడి కోలుకున్న పురుషులపై ఓ రీసెర్చ్ చేశారు. ఇందులో భాగంగా కొవిడ్? సోకిన పురుషుల్లో సంతానోత్పత్తి తగ్గుతుందని వారి అధ్యయనంలో తేలింది. స్వల్ప లక్షణాలతో అనారోగ్యానికి గురైన వారిలోనూ సంతానోత్పత్తికి సంబంధించిన ప్రోటీన్లు దెబ్బతింటున్నాయని వారు తెలుసుకున్నారు. కాగా, పురుషుల వీర్యకణాలపై చేసిన ఈ పరిశోధనను.. ఏసీఎస్? ఒమెగా జర్నల్? గత వారం ప్రచురించింది. ఈ అధ్యయనాన్ని ఐఐటీ బొంబాయితో కలిసి జస్లోక్? హాస్పిటల్, రీసెర్చ్? సెంటర్? పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ అధ్యయనంలో వైరస్? కారణంగా పురుషుల సంతానోత్పత్తి తగ్గుతుందని తాజాగా తేలినట్లు స్పష్టం చేశారు. ఈ అధ్యయనం కోసం 20 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న 10 మంది ఆరోగ్యవంతమైన పురుషుల వీర్యంతో పాటు 17 మంది కొవిడ్? బారిన పడి కోలుకున్న వారి వీర్యకణాల నమూనాలను విశ్లేషించినట్లు తెలిపారు. కరోనా బారినపడిన వారితో ఆరోగ్యవంతుల.. వీర్య కణాలను పోల్చగా.. గణనీయంగా కణాల తగ్గినట్లు అధ్యయనంలో గుర్తించారు. కరోనా బాధితుల్లో సంతానోత్పత్తి సంబంధించిన ప్రోటీన్ల సెమెనోజెలిన్? 1, ప్రోసాపోసిన్? తక్కువగా ఉన్నట్లు పరిశోధకులు చెప్పారు. ఇక, కొవిడ్?కు కారణమైన సార్స్–2 వైరస్? ప్రధానంగా శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని.. దాంతో పాటు ఇతర వ్యవస్థలను దెబ్బతీస్తుందని పరిశోధకులు తెలిపారు.



## బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన మహిళా కమిషన్

చంద్రగిరి చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ వార్డెన్ లతో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి మాట్లాడుతూ పరిస రాల శుభ్రత పాటించకపోతే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహార మెనును పాటించాలని సూచించారు. పిల్లల భద్రతకు సంబందించిన విషయాలు నిర్లక్ష్యం వహిస్తే మహిళా కమిషన్ ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకొంటామని హాస్టల్ వార్డెన్ లను హెచ్చరించారు. పిల్లలకు చదువు గురించి,సమాజంలో ఎదిగే క్రమంలో అన్ని విషయాల మీద అవగాహనతో ధైర్యంగా ఎదుర్కోగలిగే విధంగా తయారు చేయాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించా రు.రాష్ట్ర ప్రభుత్వం బాలికల భద్రతకు, రక్షణకు, సాధి కారతకు కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి తెలిపారు. పేద విద్యార్థులు బాగా చదువుకొని పెద్ద-పెద్ద ఉద్యోగాలు పొందాలని, ముఖ్యమంత్రి జగన్ వె?హన్ రెడ్డి ఆకాంక్ష అని విద్యా ర్థినులతో చెప్పారు. మన ముఖ్యమంత్రి కలను అంద రూ నిజం చేయలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్య రాలు గజ్జల లక్ష్మి విద్యార్థిను లను కోరారు. అదేవిధంగా అన్ని హాస్టల్స్ ను తనిఖీ చేసి ఆడపిల్లలకు ఎద్దైనా సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని అధిగమించేలా మహిళా కమిషన్ ద్వారా అవసరమైన చర్యలు చేపడతామని విద్యార్థినులకు భరోసా ఇచ్చారు.

## కంపెనీ మూసివేయాలని స్థానికుల ఆందోళన

విజయవాడ ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం పోరస్ కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం ఘటనపై స్థానికులు ఆందోళనకు దిగారు. దీంతో ఫ్యాక్టరీ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ని అరెస్టు చేయాలి బాధితులకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని అన్నారు. తక్షణం ఫ్యాక్టరీ మూసివేయాలంటూ నినాదాలు చేసారు. పోలీసులకి స్థానికులు తీవ్ర వాగ్వాదం జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న నూజివీడు టిడిపి ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

## ముసునూరులో ఉద్రిక్తత

విజయవాడ ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం పోరస్ కెమికల్ ఫ్యాక్టరీ అగ్నిప్రమాద ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ,ఏలూరు ఎంపి.కోటగిరి శ్రీధర్ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, నూజివీడు టిడిపి ఇంచార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి మృతులకు 25 లక్షలు నష్టపరిహారం అందజేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం మరో 25 లక్షల రూపాయలు అందిస్తుందని చెప్పడం జరిగింది. అయితే అక్కిరెడ్డి గూడెంలో ఫ్యాక్టరీని మూసివేయాలని గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఒకానొక సమయంలో గేట్లు బద్దలు కొట్టుకుని లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది అడ్డుకుని నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. కానీ గ్రామస్తులు మృతులకు కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని, ఈ గ్రామంలో ఫ్యాక్టరీని మూసివేయాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో కొద్దిసేపు ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## రేణిగుంటలో వైకాపా నిరసన

తిరుపతి తిరుపతి సమీపంలోని రేణిగుంట పరిధిలో అధికార వైసీపీ శ్రేణులు భారీ నిరసనకు దిగాయి. రేణిగుంట అర్బన్ సీఐ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కుమార్తెల



మధ్య నెలకొన్న వాగ్వివాదమే ఈ నిరసనకు కారణమని వైసీపీ శ్రేణులు పేర్కొన్నా యి. సీఐ తీరుకు నిరసనగా వైసీపీ శ్రేణులు రేణిగుంటలోని రమణ విలాస్ సమీపంలో నిరసనకు దిగాయి. పార్టీ శ్రేణుల పట్ల రేణిగుంట అర్బన్ సీఐ అంజు యాదవ్ దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలతో అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి కుమార్తె సీఐతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా సీఐ ఏమాత్రం వెనక్కు తగ్గకపోవడంతో సీఐ తీరును నిరసిస్తూ ఎమ్మెల్యే కుమార్తెతో కలిసి వైసీపీ శ్రేణులు అక్కడికక్కడే నిరసనకు దిగాయి.

## ఆర్ధరాత్రి ఉద్రిక్తత

చంద్రగిరి చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద రాత్రి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చంద్రగిరి మండలంలోని దళిత నాయకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని విగ్రహాన్ని పెట్టారు. సమాచా రం అందుకున్న డీఎస్పీ నర్సప్పతో పాటు తిరుపతి వెస్ట్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది భారీగా ప్రత్యేక బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దళిత నాయకులు కూడా విగ్రహం వద్దకు చేరుకుని కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ దళితులతో మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి కలెక్టర్ అనుమతి ఉండాలన్నారు. దానికి దళితులు తమకు ఉమ్మడి రాష్ట్రం ఉండగానే విగ్రహ ఏర్పాటుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని చెప్పారు. చంద్రగిరి జాతీయ రహదారి కూడలి (పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి)లో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుమతిచ్చారన్నారు. అయితే చంద్రగిరి రాయలవారికోటలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు జరిగినప్పుడు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండిన గల్లా అరుణకుమారి, టీడీపీ ఎంపీ శివప్రసాద్లు జాతీయ రహదారి కూడలిలో రాయల విగ్రహం పెట్టాలని.. టవర్క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారన్నారు. మరోవైపు తహసీల్దార్ శిరీష, పంచాయతీ, రెవెన్యూ అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు కలెక్టర్ ద్వారా ప్రత్యేక కమిటీ అనుమతి ఉండాలని తహసీల్దార్ కూడా స్పష్టం చేశారు. అయినా దళితులు తమకు అనుమతి ఉందని తెలపడంతో గురువారం అంబేద్కర్ జయంత్యుత్సవాలు నిర్వహించుకున్నాక విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఉత్తర్వులను చూపాలని దళితులను డీఎస్పీ కోరారు. అనంతరం పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# తటస్థ వైఖరితో పెరిగిన ఖ్యాతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14, జై హో భారత్.. ఎస్..! ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో తటస్థ వైఖరిని అవలంభిస్తున్న ఇండియాకు ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మద్దతు పెరుగుతోంది. ఫిబ్రవరి 24న రష్యా మిలిటరీ చర్య ప్రారంభం అయిన వెంటనే దాదాపు 148 దేశాలు పుతిన్ వైఖరిని ఎండగట్టాయి. ఉక్రెయిన్ దేశం పట్ల సానుభూతి ప్రకటించాయి. కానీ ఆ తర్వాత నెలన్నర రోజుల్లో పరిస్థితి మారిపోయింది. ఇపుడు రష్యా సైనిక చర్యను తప్పు పడుతున్న దేశాల సంఖ్య 93కు పడిపోయింది. అదేసమయంలో భారత్ అనుసరిస్తూ వస్తున్న తటస్థ విధానానికి అనూహ్యంగా మద్దతు పెరిగింది. దక్షిణాసియా దేశాలతోపాటు పలు గల్ఫ్ కంట్రీస్ భారత విధానాన్ని అడాప్ట్ చేసుకున్నాయి. ఉక్రెయిన్ పట్ల మానవీయ కోణంలో జాలి చూపుతూ ఆసరా అందిస్తున్న భారత్.. రష్యాకు కూడా దూరం జరగడం లేదు. రష్యా నుంచి ముడిచమురుతోపాటు గతంలో కొనసాగిన మిలిటరీ రంగ దిగుమతులను కొనసాగిస్తూనే వుంది. చౌక ధరకు ముడి చమురు సరఫరా చేస్తామన్న రష్యా ఆఫర్ను ఇండియా అంగీకరించడంతోనే అమెరికా, యుకె వంటి దేశాలు గగ్గోలు మొదలుపెట్టాయి. అమెరికా అయితే ఇండియాపై ఆంక్షలు విధిస్తామని కూడా హెచ్చరించింది. కానీ మర్నాడే మాట మార్చేసింది. అటు యుకె, ఆస్ట్రేలియా వంటి దేశాలు కూడా ముందుగా కొంచెం ఆగ్రహం వ్యక్తం చేసినా.. చివరికి ఇండియాది ఇండిపెండెంట్ ఫారిన్ పాలసీ అంటూ ఎండార్స్ చేశాయి. స్వతంత్ర దౌత్యవిధానాన్ని అవలంభిస్తున్న భారత్ను ప్రశ్నించలేమని కూడా యుకె తేల్చేసింది.ఈ క్రమంలో బైడెన్, మోదీల వర్చువల్ భేటీ, ఇండియా, అమెరికా దేశాల మంత్రిత్వ స్థాయి చర్చలు (2+2 భేటీగా పిలుస్తున్నారు) కీలకంగా కనిపించాయి. ఈ భేటీల్లో అమెరికా.. భారత్పై ఒత్తిడి తేవడం ఖాయమని అందరు అనుకున్నారు. కానీ పరిస్థితి తలకిందులైంది. ఇండియన్ ఫారిన్ పాలసీని ప్రశ్నించలేమని బైడెన్ తరపున వైట్ హౌజ్ ప్రకటించింది. కేవలం ప్రకటించడమే కాదు.. ఉక్రెయిన్, రష్యాల విషయంలో ఇండియా విధానాన్ని పరోక్షంగా సమర్థించింది కూడా. ఉక్రెయిన్కు మానవీయ కోణంలో సాయమందిస్తున్న ఇండియాను వైట్ హౌజ్ ప్రతినిధి కొనియాడారు. ఓసమయంలో వైట్ హౌజ్ ప్రతినిధి.. ఇండియన్ రాయభారా అన్న సందేహం వచ్చేలా ఆయన మాట్లాడారు. ఇదంతా ఎలా సాధ్యమైంది? ఫిబ్రవరి 24 యుద్ధం ప్రారంభమైనపుడు ఇండియా తటస్థ విధానానికి భిన్నంగా మాట్లాడిన చాలా దేశాలు.. ఇపుడు ఇండియన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఇండోనేషియా, సింగపూర్, థాయ్ లాండ్, ఫిలిప్పైన్స్, కాంబోడియా, వియత్నాం, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలతోపాటు పలు గల్ఫ్ దేశాలు భారత తటస్థ విధానాన్ని అనుసరించడం మొదలు పెట్టాయి. ఇదిలా కొనసాగుతుండగానే అనూహ్యంగా అమెరికా, యుకె వంటి దేశాలు భారత విధానాన్ని పరోక్షంగా హైలైట్ చేయడం ప్రారంభించాయి.తాజా పరిణామాల నేపథ్యంలో ఆంక్షలు విధిస్తామన్న అమెరికా.. ఇండియాను ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో చూడాలనుకుంటున్నామంటూ మరోసారి ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. అదేసమయంలో ఇండియాతో కలిసి నేవీ విన్యాసాలను కొనసాగిస్తామని తెలిపింది. భారత నౌకాశ్రయాలను ఇకపై అమెరికన్ యుద్ధ నౌకలు తరచూ సందర్శిస్తాయని కూడా ప్రకటించింది. ఇది రెండు దేశాల మధ్య రక్షణ రంగ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే.. భారత దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ అమెరికా సన్నాయి నొక్కులు నొక్కడం మాత్రం కాస్త ఆందోళన కలిగించే పరిణామమే. అమెరికాతో జరిగిన చర్చల్లో భారత వాణిని బలంగాను, ప్రబలంగాను వినిపించిన విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రొఫెసర్ జయశంకర్ ఇపుడు అందరి ప్రశంసలు పొందుతున్నారు. పలు సంస్థల అధినేతలు జయశంకర్ వాగ్ధాటిని, మన దేశ విధానాన్ని వివరించేందుకు ఆయన ఎంచుకున్న ప్లాట్ ఫామ్స్, సందర్భాలు అమోఘమని మెచ్చుకుంటున్నారు. రష్యా, భారత్ల మధ్య సంబంధాలపై వెస్టర్న్ మీడియా, అమెరికా అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు చేస్తున్న ?వ్యాఖ్యలపై భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జయశంకర్ అద్భుతమైన సమాధానం ఇచ్చారంటూ పేటీఎం సీఈఓ విజయ్ శేఖర్ శర్మ ట్వీట్ చేశారు. భారత విధానాన్ని అంతర్జాతీయంగా సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్న జయశంకర్కి రావాల్సినంత ప్రచారం ఎందుకు లభించడం లేదని కూడా ఆయన ప్రశ్నించారు. విజయ్ శేఖర్ శర్మ వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవించారు ఎడిల్వైజ్ సీఈఓ రాధికా గుప్తా. విపత్కర పరిస్థితులను ఆత్మ విశ్వాసంతో ఎలా ఎదుర్కొవాలో చెప్పేందుకు ఈ సంభాషణ మాస్టర్ క్లాస్ అంటూ రాధికా గుప్తా అభిప్రాయపడ్డారు.ఇలా ఇందరి ప్రశంసలు పొందేలా జయశంకర్ ఏం చేశారు ? ఏం చెప్పారు ? ఇదిప్పుడు ఆసక్తికరంగా మారింది. రష్యా 35 శాతం సబ్సిడీతో ముడిచమురు ఆఫర్ చేయడం.. దానికి ఇండియా ఓకే అనడం సహజంగానే అమెరికాకు, దానితో అన్ని అంశాల్లో యుఎస్తో అంటకాగే యుకెకు ఆగ్రహం తెప్పించింది. దీన్ని సాకుగా చూపి.. ఇండియాపై ఆంక్షలు విధించే అవకాశం వుందని అందరు భావించారు. కానీ పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా మారిపోయింది. అమెరికా మంత్రులతో జరిగిన 2+2 సమావేశంలో మంత్రి జయశంకర్ ముడిచమురు దిగుమతులపై వాస్తవాలను వెల్లడించారు. రష్యా నుంచి ఒక నెల రోజుల పాటు భారత్ ఎంత ముడిచమురును దిగుమతి చేసుకుంటుందో.. యూరప్ దేశాలు అంతే మొత్తం ముడిచమురును కేవలం ఒక్కపూటలో దిగుమతి చేసుకుంటున్నాయని జయశంకర్ గణాంకాలతో వివరించారు. అదేసమయంలో యుద్ధానికి తాము వ్యతిరేకమని, చర్చల ద్వారా ఇరు దేశాలు శాంతి కోసం ప్రయత్నించాలంటూ ఇప్పటికే అనేక వేదికల మీద భారత్ చెప్పిందని తేల్చి చెప్పారు జయశంకర్. ఇంకోవైపు మోడీ, బైడెన్ల మధ్య జరిగిన వర్చువల్ భేటీ తర్వాత వైట్ హౌజ్ ఆలోచనా విధానంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కారణం భారత విధానం ఇపుడు పలు ప్రపంచ దేశాలకు ఆమోదయోగ్యం కావడమే.

# కేరళలో లవ్ జీహాదీ

తిరువనంతపురం, ఏప్రిల్ 14, కేరళలో లవ్ జిహాది అంశం కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న జంటపై లవ్ జిహాదీ ముద్ర వేసి రాజకీయం చేయడం సరికాదని బాధితులు వాపోయారు. తాము ఇరువురూ ప్రేమించుకుంటున్నామని, మతాలు వేరైనా ఎవరి మతంలో వారు కొనసాగుతామని తెలిపారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడంపై సీపీఎంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేరళలోని డీవైఎఫ్ఐ నాయకుడు షిజిన్ అన్యమతానికి చెందిన యువతిని ప్రేమించి, పెళ్లి చేసుకున్నాడు. ఈ నెల 10న యువతి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఘటనపై యువతి కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇది లవ్ జిహాద్ అని, తమ కుమార్తెను కోర్టు ముందు హాజరుపరచాలని కోరుతూ యువతి తండ్రి కేరళ హైకోర్టులోహెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో యువతి కోర్టులో హాజరైంది. తాను తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు సిద్ధంగా లేనని స్పష్టం చేయడంతో హైకోర్టు వారిని విడుదల చేసింది. అయితే.. ఈ వ్యవహారంపై సీపీఎం కోజికోడ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశాయి.లవ్ జిహాద్ అనేది నిజం. ఎస్డీపీఐ, జమాత్ ఏ ఇస్లామీ వంటి సంస్థలు బాగా చదువుకున్న ఇతర మతాల యువతులను ట్రాప్ చేసి, లవ్ జిహాద్కు పాల్పడేలా ప్రోత్సహిస్తాయని అన్నారు. సదరు యువకుడు ఆ యువతిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ముందే ఆ విషయాన్ని పార్టీకి తెలియజేయాల్సిందని అభిప్రాయ పడ్డారు. ఇలా చేయకపోవడం ద్వారా ఈ ప్రాంతంలో పార్టీకి మద్దతుగా ఉండే వర్గం దూరమయ్యే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. థామస్ కామెంట్లతో సీపీఎంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే సమయంలో తమ పెళ్లిపై వివాదం జరుగుతున్నందున యువతీయువకులు స్పష్టత ఇచ్చారు. తమది లవ్ జీహాది కానే కాదని స్పష్టం చేశారు.

## వైకాపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

తాడేపల్లి నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు కీర్తించారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యబద్ధ పాలనకు అంకురార్పణ చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రస్తుతించారు. సమాజంలో ఏ వర్గమూ అణగారి ఉండకూడదని ఆశించి అందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అంబేద్కర్ అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి జగన్ గారు ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. తాజాగా మంత్రివర్గ కూర్పులోనూ సీఎం జగన్ సామాజిక న్యాయం పాటించిన తీరు దేశానికే మార్గదర్శకం అని బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు.రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, బహుజనుల బాంధవుడు, కారణజన్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆయన కోరుకున్న సమసమాజ సాధన, రాజ్యాంగ స్ఫూర్తిని సవ్యంగా ఆకళింపు చేసుకుని ఆచరిస్తున్న నిజమైన అంబేద్కర్ వారసుడు ముఖ్యమంత్రి జగన్ గారు అని పేర్కొన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలను అన్ని రంగాల్లో ఉన్నతులుగా తీర్చిదిద్దడం, మంత్రి వర్గంలో పెద్ద పీట వేయడం ద్వారా అంబేద్కర్కు సీఎం జగన్ నిజమైన నివాళి అర్పించారని మంత్రి వేణుగోపాలకృష్ణ చెప్పారు.

## బాబా సాహెబ్ జన్మదిన వేడుకలు ఘనంగా.....

పగిడ్యాల పగిడ్యాల మండలం లోని వివిధ గ్రామాలలోని ప్రజలు నాయకులు పార్టీలకు అతీతంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రాతకోట గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు అస్లాంభాష, వెంకటేశ్వర్లు,షిలార్ సాహెబ్, వెంకటరమణ,రాము, పుల్లారెడ్డి,కురుమయ్య,వసంత్, అమీర్ భాషా,పక్కీరయ్య,రమణప్రసాద్, శివకేశవ మరియు శంకరెడ్డి పాల్గొన్నారు. ముచ్చుమర్రి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా చేసిన ::ఎమ్మార్పీఎస్ మాదిగ సోదరులు:: కొండేపోగు చిన్న సుంకన్న నందికొట్కూరు బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ గురువారం నాడు 131వ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఎమ్మార్పీఎస్ మాదిగ సోదరులందరూ కలిసి అంబేద్కర్ గారి జయంతి ని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ కొండేపోగు చిన్న సుంకన్న హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వర్గీయ వెంకటేశ్వర్లు(హైట్ వెంకటేశ్వర్లు) మాదిగ ఆయనను స్మరించుకుంటూ బ్రతికున్నంత వరకు అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ అంబేద్కర్ జయంతి, వర్ధంతి, రాజ్యాంగా అవతరణ దినోత్సవాలను ఘనంగా చేసేవారు అంటూ అన్న గారికి ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మాదిగ సోదరులందరూ మౌనం పాటించారు. అలాగే చిన్న సుంకన్న మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగ రచయిత, భారతరత్న ,సంఘ సంస్కర్త కాబట్టి యావత్ భారత దేశ ప్రజలందరూ ఆయనను గుర్తుంచుకోవాలని కోరారు.ఎందుకనగా ఈరోజు బడుగు బలహీన వర్గాలు, దళిత వర్గాలు, గిరిజనులు అందరూ సమానంగా ఉన్నారు అంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పుణ్యామా అంటూ తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని ఆయన తెలిపారు. అలాగే ఆయన చదువుకున్న మహోన్నతమైన వ్యక్తి, ఈ దేశంలో ఎంతో మహోన్నతమైన వ్యక్తి, కాబట్టి ప్రపంచమంతటా మన దేశ నాయకులు వెళ్లి రాజ్యాంగం రచించడానికి వెతుకుతూ ఉంటే ఎక్కడో ఎందుకు అయ్యా మీ దేశం లోనే ఉన్నారు

## ఆ వ్యాఖ్యలు వైకాపా ఎమ్మెల్యేలకే

**జేసీ ప్రభాకర్ రెడ్డి**



తాడిపత్రి వెంట్రుక కూడా పీకలేరన్న జగన్ కా మెంట్స్ వైసీపీ ఎమ్మె ల్యేలను ఉద్దేశిం చినవే అంటూ కామెంట్ చేశారు టీడీపీ నేత, తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జేసీ ప్రభాకర్రెడ్డి. కేబినెట్ మారుస్తున్నా, ఇష్టం వచ్చినట్లు మంత్రి వర్గ కూర్పు చేసినా? ఎవరూ ఏమీ చెయ్యలేరని చెప్పడానికి ఆ రోజు ఆ సంకేతాలిచ్చా రని తన స్టయిల్లో చెప్పు కొచ్చారు జేసీ. సీఎం కామెంట్స్ను వైసీపీ ఎమ్మెల్యేలు ఆలోచించుకోవా లన్నారు. అయితే విద్యాదీవెన పేరిట విద్యార్థులతో సభ ఏర్పాటు చేసిన చోట.. ముఖ్యమం త్రి అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికా దని ఆయన అభిప్రాయపడ్డారు. తిరు మలకు వెళ్లే భక్తులు సరైన వసతులు, ఏర్పాట్లు లేక అష్టకష్టాలు పడుతున్నా రని చెప్పారు.అనంతపురం, సత్యసా యి జిల్లాల్లో జనసే నాని పవన్ కళ్యా ణ్ పర్యటనపై జేసీ ప్రభాకర్రెడ్డి స్పందించారు. కౌలురైతులకు పవన్ కల్యాణ్ ఆర్థికసా యం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజలను మేలు కొలిపే కార్యక్రమాలు ఇంకా చేపట్టాలని కోరారు. అందరం కలిసి ప్రజల కోసం పని చేయాలన్నారు. అయి తే.. పవన్ కల్యాణ్ వస్తే కానీ ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం ఇవ్వరా అం టూ వైసీపీ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు జేసీ. తమ ప్రాంతానికి కూడా రావాలని పవన్ కల్యాణ్ను జేసీ ప్రభా కర్ రెడ్డి ఆహ్వానించారు.

## సింగ్ నగర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

విజయవాడ సింగ్ నగర్ లూనా సెంట్రల్ లోని డా. బి ఆర్ అంబెడ్కర్ 131వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి, కార్పొరేటర్ షాహీనా సుల్తానా తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై వైస్సార్సీపీ కట్టుబడి ఉంది. ప్రజల సమస్యలపై పోరాడే మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. సీఎం జగన్ ప్రభుత్వం బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు పాటిస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ దళితులకు పెద్దపీట వేశారు. యువతీ యువకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలి. గత టీడీపీ ప్రభుత్వాలు దళితులను అణచివేసింది. సీఎం జగన్ దళితులను ఉన్నత స్థాయిలో నిలబెట్టారు. ఇది పేదల ప్రభుత్వం, సంక్షేమ రాజ్యమని అన్నారు.

## సదుంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

చిత్తూరు చిత్తూరు జిల్లా సదుం లో విద్యుత్, అటవీ, భూగర్బగనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. మరోసారి మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం పుంగనూరు నియోజకవర్గం లో తొలిసారి పర్యటించారు. అయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మంత్రి పలు అభవృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎండీఓ కార్యాలయ అవరణంలో చెట్లు నాటారు. తరువాత అదే ప్రాంగణం లో 60 లక్షల రూపాయలతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం ను ప్రారంభించారు. 20 లక్షల రూపాయలతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ అదనపు వసతి భవనం ను ప్రారంభించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఓ ప్రైవేట్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వరకనాథ్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, సదుం జడ్పీటిసి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కౌతాళం డాక్టర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని వారి సేవలు మరువలేనివని దేశానికి వెన్నెముక లాంటి వారు మన రాజ్యాంగ నిర్మాత అని మనం ఎంతో రుణపడి ఉన్నామని రాజ్యాంగం అనే ఆయుధంతో సమానత్వం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు మన డాక్టర్ అంబేద్కర్ అని ఆధునిక భారత నిర్మాతగా మన అందరి గుండెల్లో నిలిచిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ అని వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు పూజారి తదితరులు ఉన్నారు.

## జమ్మలదిన్నె లో అతిసార వ్యాధితో ఆరుగురు మృతి

నంద్యాల ఆళ్లగడ్డ మండలం జి.జంబులదిన్నె లో అతిసార వ్యాధి తో గత వారంలో ముగ్గురు మృతి చెందారు. బుధవారం నాడు ముగ్గురు మృతి చెందడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మిగతా వారిని ఆర్లగడ్డ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. దాదాపుగా 40 మందికి అతిసార ప్రభావంతో ఉన్నారని తెలుస్తోంది. 15 మంది దాకా నంద్యాల శాంతిరాం హాస్పిటల్ లో చికిత్స మరో పదిమంది ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుస్తోంది. గురువారం నాడు ఆర్లగడ్డ యమ్ యల్ ఏ కు తెలిసిన వెంటనే వైద్య సిబ్బందిని వెంట పెట్టుకుని గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం అతిసార ప్రభావంతో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) గ్రామంలో ఎవరైనా బాధితులు ఉంటే శాంపుల్ కలెక్ట్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించాల్సింది గా ఆదేశించారు. అనంతరం వైద్య సిబ్బంది తో అనారోగ్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ డబ్ల్యు అధికారులు తాగునీటి నమూనాలు పరిక్షీ లిస్తున్నారు. అప్రమత్తంగా ఉండి ఎప్పటికపుడు తనకు సమాచారం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామం మొత్తం పర్యటించి గ్రామ ప్రజలందరికీ భరోసా ఇవ్వడం జరిగింది.

## ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131వ జయంతి

**డివైయఫ్ఐ, ఐద్వా**

డోన్ ( విభారె) అణగారిక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు షేమిమ్ బేగం, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య మండల కార్యదర్శి నక్కి హరి లు కొనియాడారు.గురువారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 131వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు అభి భాష అధ్యక్షతన జరిగింది ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం షేమిమ్ బేగం,నక్కిహరి లు మాట్లాడుతూ పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఎన్నో హక్కులు సాధించినప్పటికీ

ఈ దేశంలో ఇప్పటికీ అంటరానివారిగా చూస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రజలు వారి యొక్క ఓటు విలువను తెలుసుకొని విలువైన విద్యావంతుడైన విజ్ఞానవంతుడు నాయకుడిని ఎన్నుకొనే విధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు ఈ దేశంలో అంటరానితనం మీద పోరాటం చేసి విజయం సాధించి పీడిత వర్గాలకు ఆశ జ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మారారు, ఈ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం అటువంటి భారత రాజ్యాంగాన్ని నిర్మించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లను ఇప్పించి రాజా అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కృషి చేశారు, అదేవిధంగా మహిళలకు సమానత్వం సమాన వాటా కావాలని ఎంతో పోరాటం చేశాదరు.ఇలాంటి మహోన్నతమైన టువంటి వ్యక్తి జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా అదృష్టం అని వారు తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించడం లో విద్యార్థులు యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి స్ఫూర్తితో చదువుకుంటూ భావితరాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి గొప్పతనాన్ని వివరించి ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల నాయకురాలు దేవి లక్ష్మి డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శ్రీను, డివైఎఫ్ఐ నాయకులు రామంజి, అశోక్ ,శిక్షావలి ,రాజేష్ ,పరమేష్, సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 131వ జయంతి



నంద్యాల ( విభారె) డోన్ పట్టణం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 131వ జయంతి సందర్భంగా చిత్రపటం ఆవిష్కరణ చేసిన ముఖ్యఅతిథి డోన్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుంకన్న గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ గారి చిత్రపటం దాత ఉద్యోగుల సంఘం నాయకుడు కొమ్ము మద్దిలేటి ఈ సమావేశానికి దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు కోయిలకొండ చెన్న కృష్ణ అధ్యక్షత వహించడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 131 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో హక్కు ఉన్నప్పటికీ ఈ దేశంలో ఇప్పటికీ అంటరానివారిగా చూస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రజలు వారి యొక్క ఓటు విలువను తెలుసుకొని విలువైన విద్యావంతుడైన విజ్ఞానవంతుడు నాయకుడిని ఎన్నుకొనే విధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు ఈ దేశంలో అంటరానితనం మీద పోరాటం చేసి విజయం సాధించి పీడిత వర్గాలకు ఆశ జ్యోతి గా మారారు. ఈ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం అటువంటి భారత రాజ్యాంగాన్ని నిర్మించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లను ఇప్పించి రాజా అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కృషి చేశారు. అదేవిధంగా మహిళలకు సమానత్వం సమాన వాటా కావాలని ఎంతో పోరాటం చేశాదరు. ఇలాంటి మహోన్నతమైన టువంటి వ్యక్తి జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా అదృష్టం అని ఆయన తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించడం లో విద్యార్థులు యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి స్ఫూర్తితో చదువుకుంటూ భావితరాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి గొప్పతనాన్ని వివరించి ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దిలేటి స్వామి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ విజయభాస్కర్ సర్వజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ మాదిగ బహుజన యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.సుదర్శనం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు జిక్కి ప్రసాద్ ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చిన్న ఎర్రన్న మాదిగ మండల కోశాధికారి సుంకాల చిన్న రాముడు ఏపీ ఎమ్మార్పీఎస్ డోన్ మండల అధ్యక్షులు చిట్యాల సుంకన్న మాదిగ మండల ప్రధాన కార్యదర్శి గౌళ విజయ్ కుమార్ మాదిగ ఆవులదొడ్డి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కిష్టన్న మాదిగ కొమ్ము హనుమన్ కొమ్ము నరసింహ కొమ్ము ప్రదీప్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలు...

బద్వేలు భారత రాజ్యాంగ నిర్మాత, శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలు గురువారం ఉదయం బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెదేపా ఎస్సీనాయకులు వల్లాటి దానం,సమ్మెట ఐజయ్య ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి కార్యక్రమానికి ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం 131వ జయంతి వేడుకల కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారుఈ కార్యక్రమంలో తెదేపా బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి,అట్లూరు మండల పార్టీ అధ్యక్షులుమల్లికార్జున రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు నరసింహనాయుడు,షేక్ మహబూబ్ బాష(బిగ్ బాస్) వడ్లపూటి నాగభూషణం, పసుపులేటి రమణయ్య, నారాయణరెడ్డి,పార్టీ జిల్లా కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి,మల్లికార్జున యాదవ్,గోపవరం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ,పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్,కాలువపల్లె సర్పంచ్ పసుపులేటి

**బిఆర్ అంబేద్కర్ ఆశయాలు తెదేపాతో సాధ్యం...**

శ్రీనివాసులు, కొండూరు గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి,ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి,బీసీసెల్ రాష్ట్రఅధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్,తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జహంగీర్ భాష,జిల్లా కార్యదర్శి లకిడి వినయ్ కుమార్,అబ్రహం,మాచుపల్లె

వెంకటకృష్ణారెడ్డి, దానం,ఐజయ్య,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోరెడ్డి జగదీశ్వర రెడ్డి,కోడూరు లక్ష్మీనారాయణ,గొడుగునూరు సుధాశేఖర్,రాజగోపాల్ రెడ్డి, రాజారెడ్డి,జయకృష్ణారెడ్డి, సుధాకర్,రాధాకృష్ణారెడ్డి, పుల్లారెడ్డి,మస్తానయ్య,రుషి కేశవ,సుబ్బరాయుడు,వీర చెన్నయ్య,బాలకోటయ్య, గురవయ్య,బెనర్జీ, ప్రసాద్ నాయుడు,రాచాయిపేట వోసా,ఆర్ ఓబయ్య, రాయప్ప, మల్లయ్య, జయరామ్,సుధాకర్,రంగయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సమస్యల సభ గ్రామసభ

కౌతాళం( విభారె) మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామ సభ సమస్యల సభగా మారింది. పంచాయతీ కార్యదర్శి ఇంచార్జ్ యోగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు కాలనీలు ఏవైన సమస్యలు ఉంటే తమ వద్దకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఎస్సీ కాలనీకి చెందిన ఓ మహిళ కామవరం రాస్తాలో డ్రైనేజీ కాలువలు నిర్మించలని గత రెండు మూడు సంవత్సరాల నుంచి చెబుతూనే ఉన్నామని ఆ డ్రైనేజి కాలువల ఎన్నో ప్రజా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి పంచాయతీ కార్యదర్శి విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రైనేజీ కాలువలు వల్ల పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని బయట కూర్చోలేక పోతున్నామని దోమలు దండయాత్ర చేస్తున్న యని పిల్లలకు డెంగ్యూ భారిన పడి లక్షలు పెట్టమని అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలు తీర్చాలని ఆమె కోరారు. 14 వ వార్డులో డ్రైనేజీ కాలువలు తీయాలిఅని నాగేంద్ర కోరారు. ఎన్టీఆర్ నగర్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని వెంటనే బలుపులు వేసి సమస్యను తీర్చాలని ఎన్టీఆర్ కాలనీ వాసులు కోరారు. వైయస్సార్ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని శిక్షావలి అధికారులను కోరారు అధికారులు స్పందించి త్వరలో సమస్యలు పరిష్కారిస్తామని సర్పంచ్ పాల్ దినకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ఉప సర్పంచ్ తిక్కయ్య ఎంపీటీసీ రాజా హమ్మద్ అనిత సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం పంచాయతీ కార్యదర్శులుఅదెప్ప ఆంజనేయ గృహ నిర్మాణ అధికారి వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ క్రీడకు తన వంతు సహకారం అందిస్తా

**:కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్.**

కర్నూలు : మన జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలని నిత్యం వ్యాయామం చేస్తూ ఉంటే ఒత్తిడి దూరమై ఆరోగ్యం మెరుగుపడుతుందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు. నగరంలోని బి క్యాంప్ లోని బాలుర ఉన్నత క్రీడామైదానంలో నిత్యం సాధన చేస్తున్న షూటింగ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం షూటింగ్ బాల్ క్రీడను సాధన చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు ని ప్రత్యేకంగా అభినందించారు.



## నయన్ స్ట్రైస్ బస్టర్ గా స్టార్ హీరోయిన్


నయనతార కోలీవుడ్ లో ప్రస్తుతం లేడీ సూపర్ స్టార్ స్టాటస్ ని ఎంజాయ్ చేస్తోంది. గత కొంత కాలంగా యంగ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ తో లీవ్ ఇన్ రిలేషన్ షిప్ లో వుంటున్న నయనతార తన పెళ్లి గురించి మాత్రం పెదవి విప్పడం లేదు. పెళ్లి చేసుకున్నారని చేసుకోబోతున్నారని వరుస కథనాలు వినిపిస్తున్నా నయ తార నుంచి ఎలాంటి స్పందన లభించడం లేదు. అంతే కాకుండా యంగ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ కూడా ఈ వార్తలపై స్పందించడం లేదు.ఎవరు ఎన్ని అనుకున్నా మాకు సంబంధం లేదు అన్నట్టుగానే వ్యవహరిస్తూ వారి వ్యవహారాల్లో వారు బిజీగా వుంటున్నారు. గత ఆరేళ్లుగా డేటింగ్ లో



వున్న ఈ జోడీపై రాని న్యూస్ అంటూ లేదు. అయితే వీరిద్దరూ ఫైనల్ గా 2021లో ఎంగేజ్ మెంట్ జరిగిందని త్వరలో పెళ్లి చేసుకోబోతున్నామంటూ ప్రకటించారు. అయితే తాజాగా వీరిద్దరు రహస్యంగా వివాహం చేసుకున్నారని త్వరలో సరోగసీ ద్వారా ఓ పాపకు జన్మనివ్వబోతున్నారంటూ వార్తలు వైరల్ అయ్యామయి. ఈ వార్తలపై కూడా నయనతార కానీ విఘ్నేష్ శివన్ కానీ స్పందించలేదు. కనీసం ఈ వార్తలని ఖండించనూ లేదు.ఇదిలా వుంటే నయనతార నటించిన తాజా చిత్రం 'కాతువాకులు రెండు కాదల్' ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన ఈ చిత్రంలో సమంత కూడా ఓ హీరోయిన్ గా నటించింది. నయనతార బాయ్ ఫ్రెండ్ విఘ్నేష్ శివన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. విఘ్నేష్ శివన్ నయనతార లలిత్ కుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఫస్ట్ టైమ్ నయనతార సమంత కలిసి నటించిన చిత్రమిది. రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలే వున్నాయి.ఔట్ అండ్ ఔట్ ఫుల్ ఫన్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని విఘ్నేష్ శివన్ తెరకెక్కించారు. నయనతార సమంత మధ్య వచ్చే సన్నివేశాలు ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ గా నిలుస్తాయని చెబుతున్నారు. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే సామ్ కు నయన్ కు మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. అది కాస్త డీప్ ఫ్రెండ్షిప్ గా మారిపోయిందని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఇటీవల జరిగిన నయనతార పుట్టిన రోజు వేడుకల్లో సమంత మాత్రమే పాల్గొనడం.. ఇద్దరి మధ్య కుదిరిన బాండింగ్ ని తెలియ జేసింది.వీరిద్దరి మధ్య అనతి కాలంలోనూ బాడింగ్ చాలా స్ట్రాంగ్ గా మారిందట. వీరిద్దరి మధ్య బాడింగ్ ఎంత డీప్ గా మారిందంటే ప్రస్తుతం నయనతార స్ట్రైస్ బస్టర్ గా సమంత మారిపోయిందని చెబుతున్నారు.స్టార్ హీరోయిన్ ల మధ్య స్నేహ బంధం అన్నది కామనే కానీ సామ్ – నయన్ మధ్య ఏర్పడిన బంధాన్ని వారి బాండింగ్ ని చూసిన వారంతా ప్రత్యేకంగా వీరి గురించి చర్చించుకుంటున్నారు. సమంత ప్రస్తుతం 'శాకుంతలం' యశోద వంటి చిత్రాల్లో నటిస్తోంది. అలాగే మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'గాడ్ ఫాదర్' లో నయనతార నటిస్తోంది.

## కిక్కివ్వని మెగా హీరో పంచ్

టాలీవుడ్ చిత్రాలకు ఇప్పుడు దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ ఏర్పడింది. మార్కెట్ కూడా రికార్డు స్థాయిలో జరుగుతుండటంతో మన హీరోలు అత్యధికంగా భారీ బడ్జెట్ చిత్రాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. అంతే కాకుండా తమని అభిమానించే ప్రేక్షకులు అభిమానుల కోసం ఎలాంటి ప్రయోగాలైనా చేయడానికి వెనుకాగటం లేదు. అంతే కాకుండా స్టోరీ డిమాండ్ మేరకు ఎంత రిస్క్ అయినా సరే భరించడానికి ముందు కొస్తున్నారు. ఇక నచ్చిన పాత్ర కోసం అది డీ గ్లామర్ రోల్ అయినా సరే దాని కోసం ఎంత వరకు శ్రమించాలో అంత వరకు శ్రమిస్తున్నారు.ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఓ విధంగా చెప్పాలంటే ఒళ్లు హూనం చేసుకుంటున్నారు. ఇటీవల స్టైలిష్ స్టార్ గా పేరు తెచ్చుకున్న బన్నీ 'పుష్ప' చిత్రం కోసం డీ గ్లామర్ పాత్రలో నటించి చాలా వరకు



అడవుల్లో పుష్పరాజ్ పాత్ర కోసం చాలా శ్రమించారు. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ గా నిలవడంతో బన్నీ శ్రమ ఫలించింది. ఆయనని అనూహ్యంగా పాన్ ఇండియా స్టార్ గా నిలబెట్టింది.ఇదే తరహాలో క్యారెక్టర్ డిమాండ్ ని బట్టి మెగా హీరో వరుణ్ తేజ్ కఠోరంగా శ్రమించి చేసిన చిత్రం 'గని'. బాక్సింగ్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం కోసం బాక్సర్ లుక్ లోకి రావడానికి వరున్ తేజ్ చాలా శ్రమించారు. కొంత కాలం ప్రత్యేకంగా బాక్సింగ్ లో శిక్షణ కూడా తీసుకున్నారు. భారీ అంచనాలు పెట్టుకుని ఒళ్లు హూనం చేసుకుని నటించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురిచేసింది. తొలి రోజు తొలి షో నుంచే ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వినిపించలేదు. విడుదలైన అన్ని చోట్ల నుంచి యునానిమస్ గా ఈ మూవీకి డివైడ్ టాక్ వినిపించి షాకిచ్చింది.ఏప్రిల్ 8న బారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం 3 రోజులకు గానూ సాధించిన వసూళ్లు ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్ కి షాకిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి దాదాపుగా 4 కోట్లకు మించి షేర్ రాకపోవడం భారీ షాక్ గా చెబుతున్నారు. దాదాపు భారీ స్టార్ కాస్టింగ్ తో 30 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీని నిర్మించారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాంటి ఈ మూవీ కేవలం 4 కోట్ల షేర్ ని మాత్రమే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాబట్టడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది.కిరణ్ కొర్రపాటి దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రాన్ని అల్లు బాబీ సిద్దూ ముద్ద నిర్మించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్ర బిజినెస్ భారీ స్థాయిలోనే జరిగినా ఆ స్థాయిలో వసూళ్లని రాబట్టలేకపోవడంతో ఈ చిత్రాన్ని రిలీజ్ చేసిన డిస్ట్రిబ్యూటర్లకు భారీ నష్టాలు రావడం ఖాయం అనే కామెంట్ లు ట్రేడ్ సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించి వసూళ్ల పరిస్థితి ఇలా వుంటే తాజాగా ఈ చిత్రానిక ఇమరో బిగ్ షాక్ తగలబోతోంది.ఇప్పటికే ఈ మూవీ ని కొన్ని థియేటర్లలో నుంచి తొలగిస్తున్నారు. బుధవారం విజయ్ 'బీస్ట్' రిలీజ్ కాబోతుండగా.. మరో రెండు రోజుల్లో 'కేజీఎఫ్ చాప్టర్ 2' రిలీజ్ కానున్న నేపథ్యంలో మరిన్ని థియేటర్ల నుంచి 'గని' చిత్రాన్ని తొలగించి ఆ థియేటర్లని ఈ రెండు చిత్రాలకు కేటాయిస్తున్నారట. ఇది నిజంగా వరుణ్ తేజ్ ఫ్యాన్స్ కి చేదు వార్తే అని ఈ రెండు సినిమాతో 'గని' కలెక్షన్స్ చాలా వరకు డ్రాప్ కావడం ఖాయం అని అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు.

## ఆ ఇమేజ్ ని యష్ క్యాష్ చేసుకోలేకపోతున్నాడా?

చాలా మంది హీరోలు కల్ట్ ఇమేజ్ కోసం ఎదురుచూస్తుంటారు. అలాంటి ఇమేజ్ తమకి రాలేదే అని ఫీలవుతుంటారు. కానీ ఊహించని రీతిలో 'కేజీఎఫ్ చాప్టర్ 1' తో దేశ వ్యాప్తంగా సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న యష్ మాత్రం ఆ ఇమేజ్ ని కాపాడు కోలేకపోతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'కేజీఎఫ్ చాప్టర్ 1' 2018 డిసెంబర్ లో ఇండియా వైడ్ గా పాన్ ఇండాయా రేంజ్ లో ఐదు భాషల్లో విడుదలైంది. సంచలన విజయాన్ని సాధించింది. కల్ట్ క్లాసిక్ గా ప్రపంచ వ్యాప్తంగా వున్న సినీ లవర్స్ ని విశేషంగా ఆకట్టుకుంది.ఈ చిత్రంలో రాఖీభాయ్ గా యష్ ని ప్రెజెంట్ చేసిన తీరు స్వాగ్ అతని



యాటిట్యూడ్ విలన్ ల పాలిట మోన్ స్టార్ గా చూపించిన తీరు ఇండియన్ సినీ ప్రేక్షకుల మదిలో ఫినామినల్ రెస్పాన్స్ ని అందించింది. రాఖీ భాయ్గా స్క్రీన్ పై తనదైన స్టైల్ ని స్వాగ్ ని ప్రదర్శించి ట్రెండ్ సెట్ చేసిన యష్ రియల్ లైఫ్ లో ఆ క్రేజ్ ని ఇమేజ్ ని నిలబెట్టుకోలేకపోతున్నాడన్నది తాజా వాదన. ఈ మూవీతో వచ్చిన క్రేజ్ కానీ.. ఆ స్టార్ ఇమేజ్ కానీ యష్ లో ఏ మాత్రం కనిపించడం లేదు.'కేజీఎఫ్ చాప్టర్ 2' మరో రెండు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. అ నేపథ్యంలో వరుస ప్రమోషన్స్ తో పాల్గొంటున్న యష్ మాత్రం రీల్ లైఫ్ కి పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాడు. చాలా డౌన్ టు ఎర్త్ పర్సన్ లా చాలా బిడియస్తుడిలా కనిపిస్తున్నారు. ఇవన్నీ వుంటే సూపర్ స్టార్ గా నిలబడటం కష్టమే అంటున్నారు విశ్లేషకులు. ఇవన్నీ పక్కన పెడితే కన్నడలో మాత్రం యష్ సూపర్ స్టార్. కానీ ఇతర భాషల్లో మాత్రం తనని అంతా రాఖీ భాయ్ గానే చూస్తున్నారు.ఈ ఇమేజ్ నుంచి బయటపడి ప్రత్యేకంగా స్టార్ ఇమేజ్ ని దక్కించుకుంటే కానీ ఇతర భాషల్లో యష్ ని ఓ స్టార్ గా చూసే అవకాశం లేదు. ఈ మూవీ తరువాత యష్ ఎంచుకునే పాత్రలు సినిమాలతో అయినా ఆ ఇమేజ్ ని దక్కించుకుంటాడేమో చూడాలి అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. రాఖీ భాయ్ క్యారెక్టర్ కి యష్ రియల్ క్యారెక్టర్ కి చాలా వ్యత్యాసం వుంది. ఆ క్రేజ్ ని యష్ రియల్ లైఫ్ లోనూ క్యారీ చేసి వుంటే ఇప్పటికే స్టార్ ఇమేజ్ ని సొంతం చేసుకునేవాడు. ఆ రేంజ్ లో కన్నడ ఇండస్ట్రీ మినహా ఇతర రాష్ట్రాల్లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ని సొంతం చేసుకుని వుంటే నిజంగా ఒక్క సినిమాతో పాన్ ఇండియా వైడ్ సూపర్ స్టార్ అయ్యేవాడు అయితే ఈ నేపథ్యంలో భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న 'కేజీఎఫ్ చాప్టర్ 2' హ్యూజ్ బ్లాక్ బస్టర్ గా నిలిస్తే మాత్రం యష్ సూపర్ స్టార్ గా పాన్ ఇండియా వైడ్ గా క్రేజ్ ని సొంతం చేసుకోవడం ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి.చాప్టర్ 1 హ్యూజ్ సక్సెస్ కావడంతో చాప్టర్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 14న విడుదల కాబోతున్న ఈ మూవీ పాన్ ఇండియా స్థాయిలో రికార్డు స్థాయి విజయాన్ని సాధిస్తే యష్ నిజంగానే సూపర్ స్టార్ కావడం ఖాయం. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రానికి ఓపెనింగ్స్ కూడా దేశ వ్యాప్తంగా భారీ స్థాయిలో వుండే అవకాశం వుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే యష్ పంట పండినట్టే అంటున్నారు.

## వరుసగా ఐదు ఓటములు.. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు చేరాలంటే.?

ఐపీఎల్ చరిత్రలో తిరుగులేని జట్టుగా నిలిచిన ముంబై ఇండియన్స్.. ఐపీఎల్ 15వ సీజన్‌లో ఘోరంగా విఫలమైంది. ఇప్పటి వరకు ఈ ఏడాది సీజన్‌లో ముంబై బోణి కొట్టలేదు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఓటమి చెంది పాయింట్ల పట్టికలో అఖరి స్థానంలో నిలిచింది. ముంబై బ్యాటింగ్ పరంగా రాణిస్తున్నప్పటికీ.. బౌలర్లు ఏ మాత్రం ప్రభావం చూపడంలేదు. ఇక ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఐపీఎల్-2022లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుందా అన్న ప్రశ్న అందరిలో నెలకొంది. కాగా ఐపీఎల్-2014లో కూడా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమి చెందిన ముంబై ... పడి లేచిన కెరటంలా వరుస విజయాలు సాధించి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది.. అయితే ఈ సారి కూడా అదే రిపీట్ అవుతుందని కొంత మంది అభిప్రాయపడుతుండగా... మరి కొంత మంది ముంబై పని అయిపోయింది అని కామెంట్లు చేస్తున్నారు. ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో మరో 9 లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. 9 మ్యాచ్‌ల్లో 8 మ్యాచ్‌లు విజయం సాధిస్తానే ముంబై ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. కాగా ముంబై మరో ఓటమి చవిచూస్తే.. వారి ప్లేఆఫ్ అవకాశాలు సంక్లిష్టం అవుతాయి. ఇక పాయింట్ల పట్టికలో రాజస్తాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మొదటి 4 స్థానాల్లో నిలిచాయి.ముంబై జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), డెవాల్డ్ బ్రీవిస్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, కీరన్ పొలార్డ్, జయదేవ్ ఉనద్కత్, మురుగన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా, టైమల్ మిల్స్, బాసిల్ థంపి, డేనియల్ సామ్స్, ఫాబియన్ సింగ్, అన్మోల్‌ప్రీత్ , సంజయ్ యాదవ్, రిలే మెరెడిత్, మయాంక్ మార్కండే, టిమ్ డేవిడ్, ఆర్యన్ జుయల్, అర్జున్ టెండూల్కర్, హృతిక్ షోకీన్, రాహుల్ బుద్ధి, అర్షద్ ఖాన్, రమణదీప్ సింగ్




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190